

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

కొత్త ఏడాదిలో అందరి జీవితాల్లో వెలుగులు రావాలి. కొత్త ఏడాది స్వర్ణ యుగం రావాలంటే రాతి యుగం పోవాలి. పాతికేళ్ల క్రితం నా ఆలోచన వల్ల తెలుగు యువత బాగుపడ్డారు. సూపర్ సిక్స్ ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకువస్తా, సంపదను ఎలా పెంచుకోవాలో ప్రజలకు నేర్పిస్తా, సమర్థ నాయకత్వం కోసమే ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరణ. తెలుగుజాతి స్వర్ణయుగం కోసం రా కదలి రా.. కార్యక్రమం. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అందరూ కదిలి రావాలి.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## జగన్‌కు సుప్రీంలో షాక్

ఆర్ 5 జోన్‌పై విచారణ ఏప్రిల్‌కు వాయిదా

6

## దోచుకున్న ఆస్తులకు చట్టబద్ధత కోసమే ఈ చట్టం తీసుకొచ్చారా?

- పవన్ విమర్శ

6

# సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు..

# రా.. కదలి రా!



### కనిగిరి సభలో చంద్రబాబు సమర శంఖారావం

- తెలుగుజాతి స్వర్ణయుగం కోసం..ప్రజలంతా ఏకమవ్వాలి
- జగన్ తన తప్పులకు ఎమ్మెల్యేలను బలిపశువుల్ని చేస్తున్నాడు
- చేతకాని పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి
- ఇంత పనికిమాలిన ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదు
- సూపర్ సిక్స్ ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకువస్తా
- వెలిగొండ పూర్తి కావాలన్నా, మార్కాపురం జిల్లా కావాలన్నా టీడీపీ రావాలి

2,3

## వైసీపీలో ఆగని కల్లోలం!

### మరో వికెట్ డౌన్

పార్టీని వీడుతున్నట్లు ప్రకటించిన రాయదుర్గం ఎమ్మెల్యే



6

## పార్టీ అండగా ఉంటుంది

- బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం
- ఉత్తరాంధ్రలో ముగిసిన నిజం గెలవాలి పర్యటన

5



## సైకో పాలనలో పేదవాడి ప్రాణాలు గాలిలో దీపమే!

- అసమర్థపాలనతో వైద్య, ఆరోగ్యరంగం గాలికి
- వ్యవసాయ సంక్షోభంతో అన్నదాతల ఆత్మహత్యలు




- జగన్ రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 7

5

## సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు..

# రా.. కదలి రా!

## కనిగిరి సభలో చంద్రబాబు సమర శంఖారావం



- తెలుగుజాతి స్వర్ణయుగం కోసం.. ప్రజలంతా ఏకమవ్వాలి
- జగన్ తాను చేసిన తప్పులకు ఎమ్మెల్యేలను బలిపశువుల్ని చేస్తున్నాడు
- చేతకాని పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి
- ఇంత పనికిమాలిన ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదు
- సూపర్ సిక్స్ ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకువస్తా
- వెలిగొండ పూర్తి కావాలన్నా, మార్కాపురం జిల్లా కావాలన్నా టీడీపీ రావాలి

కనిగిరి: సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని, టీడీపీ పిలుపునిచ్చిన రా.. కదలిరా కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. తెలుగుజాతి స్వర్ణయుగం కోసం అందరూ కలిసిరావాలన్నారు. జగన్ చేతకాని పాలనతో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కివెళ్లిందన్నారు. శుక్రవారం నాడు ఉమ్మడి ప్రకాశం జిల్లా కనిగిరిలో నిర్వహించిన రా.. కదలిరా కార్యక్రమం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.... ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలు నరకం అనుభవించారన్నారు. ఈ నూతన సంవత్సరంలో సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపి మనకు మంచి రోజులు రావాలని సంకల్పం చేద్దాం. నాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలిరా అంటే అది ప్రభంజనం అయింది. ప్రజలే సారధ్యం వహించి తెలుగుదేశాన్ని గెలిపించారు. నేడు సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి రా.. కదలిరా అని పిలుపునిస్తున్నా...ఇది మనందరి సమష్టి బాధ్యత. ప్రపంచంలో తెలుగు జాతి నెం.1 కావాలి, అందుకు తగ్గ సత్తా, తెలివితేటలు మనదగ్గర ఉన్నాయి. కానీ నేడు రాష్ట్రం లో ప్రజాస్వామ్యం లేదు. చైతన్యం ఉన్న తెలుగు జాతి భయపడే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వాన్ని సాగనంపి తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### పౌరుషాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా

పౌరుషాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా, ఈ జిల్లా నుంచే నేడు రా.. కదలి రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టా. బ్రిటిష్ వారి తూటాలకు ఎదురొడ్డిన ప్రకాశం పంతులు జన్మించిన గడ్డపై పుట్టిన మీరు ఈ సైకో పెట్టే అక్రమ కేసులకు భయపడతారా? ఒంగోలు గిత్తకు ప్రపంచ ప్రఖ్యాతి ఉంది. 21 సంవత్సరాల క్రితమే ఒంగోలు గిత్తను ప్రమోట్ చేసిన పార్టీ తెలుగుదేశం. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గెలాక్సీ గ్రానైట్ ఇక్కడే ఉంది. నేడు జగన్ రెడ్డి మనుషులు పులివెందుల నుంచి వచ్చి గ్రానైట్ ను దోచుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్నవారు పేదలుగా ఉన్నారు, రాష్ట్రం వదలి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిన వారు ఆర్థికంగా బలపడ్డారు. దీనికి కారణం ఈ చేతకాని వైసీపీ పాలన. భవిష్యత్ లో కనిగిరి దశ, దిశ మార్చే బాధ్యత టీడీపీ తీసుకుటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### జగన్ రెడ్డి పాలనలో అందరూ బాధితులే

ఎన్నికల ముందు ముద్దులు పెట్టిన జగన్ రెడ్డి నేడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. గ్రామ పెద్ద చెడు వ్యక్తి అయితే ఆ గ్రామం నాశనమవుతుంది. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి సైకో అయితే రాష్ట్రం ఏమవుతుందో ఇప్పుడు అదే జరుగుతోంది. జగన్‌రెడ్డి పాలనలో అందరూ బాధితులే. భర్త కళ్లదుటే మహిళలకు రక్షణ లేదు. మొన్న విశాఖలో ఒక యువతిని 11 మంది అత్యాచారం చేశారు. అంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో చూడండి. టీడీపీ హయాంలో యువతకు ఉద్యోగాలిస్తే నేడు జగన్ గంజాయి ఇస్తున్నాడు.

నా హయాంలో ఐటీ ఉద్యోగాలిస్తే జగన్‌రెడ్డి రూ. 5 వేల వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చారు. వైసీపీ పాలనలో నిత్యాసరాల ధరలన్నీ పెరిగాయి, సామాన్యుడు బతికే పరిస్థితిలేదు. దేశంలోకెల్లా పెట్రోల్, డీజిల్ పై పన్నులు ఏపీలోనే ఎక్కువ. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదు. కానీ నేడు 9 సార్లు పెంచారు. అన్నింటిపై పన్నులు వేస్తున్నారు. నేను చెత్త నుంచి సంపద సృష్టిస్తే నేడు ఈ చెత్త ముఖ్యమంత్రి చెత్తపై పన్ను వేశాడు.

రాష్ట్రంలోని ప్రజలందరి ఆదాయం ఎంత ఉందో అంత అప్పు రాష్ట్రంపై ఉంది. ఈ అప్పంతా మనమే కట్టాలి. వైసీపీ పాలనలో రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ రివర్స్ అయిపోయాయి. నిరుద్యోగం తాండవిస్తోంది. రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టారు. టీడీపీ జనసేన ప్రభుత్వం వస్తే ఎలా చేస్తారని కొంతమంది నన్ను అడుగుతున్నారు. నాకున్న అనుభవంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చంద్రబాబు చెప్పారు.

### మద్యం, ఇసుక, మైనింగ్ లో కోట్లు దోచుకుంటున్నారు

టీడీపీ హయాంలో ఉచిత ఇసుక ఇచ్చాం, కానీ నేడు ఎక్కడైనా ఉచితంగా ఇసుక దొరుకుతుందా? నేడు ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు. ఈ డబ్బంతా సాయంత్రానికి తాడేపల్లి కొంపకు వెళ్తోంది. నాసిరకం మద్యంతో పేదల రక్తం తాగుతున్నారు. మద్యం, మైనింగ్‌లో లక్షల కోట్లు దోచుకుంటున్నారు. టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం రేట్లు తగ్గించి, నాణ్యమైన మద్యం విక్రయిస్తాం. జగన్ రెడ్డి నియంత పోకడ పోతున్నాడు. ప్రశ్నించినవారిపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు బనాయిస్తున్నారు. 45 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఇంత పనికిమాలిన ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదని చంద్రబాబు దుయ్యబట్టారు.

### జగన్ తాను చేసిన తప్పులకు ఎమ్మెల్యేలను బలిపశువుల్ని చేస్తున్నాడు

5 ఏళ్లు చేసిన పాపాలు జగన్‌ని వెంటాడుతున్నాయి. సర్వేలతో ఓటమి భయం పట్టుకుంది, అందుకే ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్త పక్కింట్లో వేస్తారా? కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నింటిలో దోపిడీకి పాల్పడుతున్నాడు. ఆయన్ని ఎందుకు మార్చలేదు? యర్రగొండపాలెంలో మంత్రి బట్టలిప్పి తిరిగాడు, ఆయన్ని కొండపికి మార్చారు. యర్రగొండపాలెం చెత్త తీసుకెళ్లి కొండపిలో వేస్తే బంగారం అవుతుందా? మార్కాపురం ఎమ్మెల్యే.. నయా నయాం, వాళ్ల తమ్ముడు చోటా నయాం అని అక్కడి ప్రజలే అంటున్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే పోటీచేయలేనని పారిపోయాడు. సంతనూతలపాడు ఎమ్మెల్యేకు ప్రతి పనిలో వాటాలే.. ఆయనకు సీటు లేదు. రాష్ట్రం, జిల్లా అంతా నాదే అన్న బాలినేని అడ్రస్ గల్లంతైంది. ఇది రాజకీయమా? జగన్ తాను చేసిన తప్పులకు తన ఎమ్మెల్యేలను బలిపశుల్ని చేశాడని చంద్రబాబు విమర్శించారు.

### గౌరవ సభలోనే అడుగుపెడతా

వైసీపీలో ప్రజా సేవ చూసి కాదు.. నన్ను, పవన్‌ని, లోకేశ్‌ని తిట్టిన వాళ్లకే ఎంపీ, ఎమ్మెల్యే సీట్లిస్తారంట. నన్ను, మా ఆవిడను అసెంబ్లీ సాక్షిగా బూతులు తిడితే పెద్ద నాయకులు అవుతారా? 23 క్లైమోర్ బాంబులకే నేను భయపడలా? కానీ నా భార్యను అసెంబ్లీలో తిట్టినపుడు జీవితంలో మొదటిసారి బాధపడ్డా. ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. మళ్లీ గౌరవ సభగా మార్చాకే సభలో అడుగు పెడతానని శపథం చేశా. నా శపథం నెరవేర్చుతారా? నేను అధికారం కోసం రాలేదు. తెలుగు జాతిని నెం. 1 చేయాలన్నదే నా తపన. నాడు ఐటీని అభివృద్ధి చేయటం వల్లే నేడు తెలంగాణకు దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వస్తోంది. త్వరలో తెలుగు జాతి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తయారవుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

- మిగతా వివరాలు 3వ పేజీలో

5 ఏళ్ల వైసీపీ పాలనలో ఎవరికైనా న్యాయం జరిగిందా? మీ జీవన ప్రమాణాలు పెరిగాయా? జగన్ రెడ్డి బటన్ నొక్కుడు అంటూ ఒక చేత్తో రూ. 10 ఇచ్చి మరో చేత్తో రూ. 100 దోచుకుంటున్నారు. నేను 25 ఏళ్ల క్రితం ఐటీని ప్రమోట్ చేశా, హైదరాబాద్ కేంద్రంగా తెలుగు వారికి ఒక రాజధానిని అభివృద్ధి చేశాం. ఐటీ అభివృద్ధితో మన తెలుగువారు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో

### వైసీపీ పాలనలో ప్రజలు జీవన ప్రమాణాలు పెరిగాయా?

స్థిరపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. ఆ సంపదతో ప్రజలకు సంక్షేమం అందించాలి. కానీ ఈ ప్రభుత్వానికి సంపద సృష్టించడం, ఉద్యోగాలివ్వటం తెలీదు. 5 ఏళ్లలో ఒక్క సారైనా జాబ్ క్యాలెండర్ వచ్చిందా, డీఎస్సీ ఇచ్చారా, పెట్టుబడులు, పరిశ్రమలు తెచ్చారా? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? నిరుద్యోగులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏపీనే. జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలి. 2029 నాటికి ఏపీ దేశంలో నెం.1 కావాలని ప్రణాళిక రూపొందించాం. అమరావతి, పోలవరం నిర్మాణంతో పాటు రూ. 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చా. మనకు సముద్ర తీర ప్రాంతం ఉంది, ఇక్కడ పరిశ్రమలు పెడితే యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని చంద్రబాబు అన్నారు.

చైతన్యరథం

# సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు..

# రా.. కదలి రా!

(2వ పేజీ తరువాయి)

## పేదల కోసమే సూపర్ సిక్స్

టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తాం. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం కింద ఒక్కొక్కరికీ రూ. 15 వేలిస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. నిత్యావసరాల ధరలు తగ్గిస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రైతులకు అన్నదాత పథకం కింద ఏడాదికి రూ. 20 వేలిస్తాం. డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాం. రైతులను అన్ని విధాల ఆదుకుంటాం. యువత ఈ 100 రోజులు కష్టపడాలి. సైకిలెక్కి టీడీపీ జెండా పెట్టుకోండి. మీకు దారి చూపిస్తాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. డీఎస్సీ ఇస్తాం. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాం. ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. సురక్షిత మంచినీరు అందిస్తాం. జగన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టును మూల్యాన్ని కాదని, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. వెలిగొండ పనులను నేనే ప్రారంభించాం. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే వెలిగొండ పూర్తి చేస్తాం. టీడీపీకి బీసీలు వెన్నెముక. వారి రుణం తీర్చుకుంటా. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రోత్సహిస్తాం. మైనార్టీలకు రంజాన్ తోఫా కూడా ఇవ్వలేదు. ఎస్సీలకు 30సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ఎస్సీ యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీని జైలు నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లారా? ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఆదుకునే బాధ్యత నాది. వైసీపీ పాలనలో వాలంటీర్ కి ఉండే గౌరవం కూడా సర్పంచులకు లేదు. నిధులు, విధులు లేవు. స్థానిక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమర్థంగా ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది. నిధులు లేక సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. సర్పంచ్ లకు గౌరవం పెంచే బాధ్యత టీడీపీదేనని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ప్రకాశం జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

టీడీపీ హయాంలో కనిగిరికి ట్రిపుల్ఐటీ తెచ్చే జగన్ ఒంగోలుకి తీసుకెళ్లి ప్రయివేట్ భవనంలో పెట్టారు. ట్రిపుల్ ఐటీని మళ్లీ కనిగిరికే తీసుకువస్తాం. నాడు నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యానుఫాక్చరింగ్ జోన్ పెట్టాం. అది వచ్చి ఉంటే ఇక్కడి పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేవి. దాన్ని తీసుకొచ్చే బాధ్యత నాది. ఐదేళ్లలో రామాయపట్నం పోర్టును పూర్తి చేయలేకపోయారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పూర్తి చేస్తాం. ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య లేకుండా చూస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇస్తాం. ఇది మొదటి దశలో పూర్తి చేస్తా. గుండ్లకమ్మ, కొరిశపాడు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు తీసుకెళ్లి గోదావరి నీరు ఇస్తాం. నాగార్జున సాగర్ కుడికాలువకు గోదావరి నీరు తెచ్చి నీటి ఎద్దడి లేకుండా చేస్తాం. మార్కాపురం జిల్లా కావాలనే కోరిక తీరుస్తాం. కందుకూరును ఒంగోలు జిల్లాలో కలుపుతా. ఒంగోలు, మార్కాపురం, కనిగిరిలో టిడ్కో ఇళ్లు పూర్తి చేయలేదు. టిడ్కో ఇళ్లు ప్రజల సంపద. మీకు అప్పగించే బాధ్యత నాది. ప్రకాశం జిల్లాకు ఆక్వాల్యాబ్, పొగాకు పరిశ్రమలు తెస్తాం. ప్రకాశం జిల్లా యువతకు స్థానికంగానే ఉపాధి కల్పిస్తాం. ప్రభుత్వం తెచ్చిన భూహక్కు చట్టం ద్వారా ప్రమాదం పొంచివుంది. అది వస్తే మీభూమి మీపేరు మీద ఉండదు. భూహక్కు చట్టం రద్దు చేస్తాం. ప్రకాశం జిల్లాలో జరిగిన భూకుంభకోణాలపై సిట్‌తో దర్యాప్తుచేస్తాం. ఆ భూముల్ని తిరిగి ప్రజలకు అప్పగిస్తాం. ఒంగోలు టౌన్ లో అమృత్ పథకం కింద రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణం ప్రారంభించి 80శాతం పనులు పూర్తి చేశాం, మిగిలిన పనులు కూడా పూర్తి చేయలేకపోయారు. ఆ పనులు తామే పూర్తి చేస్తామని చంద్రబాబు చెప్పారు.

## రా... కదలిరా

తెలుగుజాతి స్వర్ణయుగం కోసం రా.. కదలి రా. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కోసం, మార్కాపురం జిల్లా కోసం, మీ పిల్లల ఉద్యోగాల కోసం, రైతన్నల బాగు కోసం, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల భవిష్యత్తు కోసం, ఆడబిడ్డల రక్షణ కోసం, రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం రా.. కదలి రా.. అంటూ చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరి భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. జగన్ రాజకీయాలకు అనర్హుడని రాబోతున్న ప్రజలంతా ఒక్కటై తిరుగులేని మెజార్టీతో టీడీపీ, జనసేనను గెలిపించాలని చంద్రబాబు కోరారు.

## కొత్త ఏడాది స్వర్ణ యుగం రావాలంటే రాతి యుగం పోవాలి

ఎన్నో బాధలు చూ: ఐదేళ్ళ నరకం అనుభవించాం. కొత్త ఏడాదిలో అందరి జీవితాల్లో వెలుగులు రావాలి. కొత్త ఏడాది స్వర్ణ యుగం రావాలంటే రాతి యుగం పోవాలి. సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి. పాతికేళ్ల క్రితం నా ఆలోచన వల్ల తెలుగు యువత బాగుపడ్డారు. తెలుగు యువతకు అండగా నిలబడతాం. మీరు ఒక అడుగు ముందుకేస్తే నేను పది అడుగులు ముందుకేస్తానని చంద్రబాబు అన్నారు. వివేకాను చంపిన వాళ్ళు మేం మొదట గుండెపోటు, రక్తపు వాంతులు అన్నారు. నాపై అభాండాలు వేసి, కోడికత్తి డ్రామా ఆడి అధికారంలోకి వచ్చారు. వివేకా హత్యపై నాడు సీబీఐ విచారణ కావాలన్నారు. అధికారంలోకి వచ్చాక సీబీఐ వద్దన్నారు. కోడికత్తి శ్రీను చేయని పాపానికి 5 ఏళ్ళ నుంచి జైల్లో మగ్గుతున్నాడు. బాబాయ్ కూతురు సునీతపై కేసులు పెట్టారు. మీ సొంత చెల్లెలు వేరే పార్టీలో చేరితే మరుసటి రోజే తిడుతున్నారు. నేతలు, బూతులు మీ నాటిని ఎదుటివారిపైకి వేసుకున్నారు. టీడీపీ పేపర్ ఉందని అభ్యోగిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ముందు అమరావతే రాజధాని అన్నారు. ఎన్నికల తర్వాత మూడు రాజధానులు అన్నారు. సూపర్ సిక్స్ ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకువస్తా. సంపదను ఎలా పెంచాలో ప్రజలకు నేర్పిస్తా. సమర్థ నాయకత్వం కోసమే ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తా. నా నియోజకవర్గంలో కూడా నాపై అభిప్రాయం తీసుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు.









కనిగిరి సభ అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో సమావేశం అయిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు





రాముస్న

సార్వత్రిక ఎన్నికలకు టీడీపీ-జనసేన ప్రచార భేరి మోగించాయి. ఈ రెండు పార్టీలు సంయుక్తంగా తలపెట్టిన 'రా.. కదలిరా' రాష్ట్రవ్యాప్త సభల్లో తొలి సభ ప్రకాశం జిల్లా కనిగిరిలో శుక్రవారం లక్షలాదిమంది జనసందోహం హాజరవగా అట్టహాసంగా జరిగింది. ఈ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని సైకో పాలనను అంతం చేయాలంటే ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి టీడీపీ-జనసేన కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు ఇచ్చారు. కనిగిరి సభకు ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి రెండు పార్టీల కార్యకర్తలు, సామాన్య ప్రజలు భారీగా తరలివచ్చారు. ఒంగోలు పార్లమెంటు పరిధిలోని టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలతో పాటు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమన్వయంతో పనిచేసి కనిగిరి సభను అద్భుత రీతిలో విజయవంతం చేశారు.











# వైసీపీలో ఆగని కల్లోలం!

## మరో వికెట్ డౌన్ ◆ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించిన రాయదుర్గం ఎమ్మెల్యే

- సర్వే పేరు చెప్పి తన గొంతు కోశారంటూ జగన్‌పై తీవ్ర వ్యాఖ్యలు
- మునుగుతున్న నావలో ఎందుకనే ఆలోచనలో నేతలు

తాడేపల్లి: [illegible]

### మునుగుతున్న నావలో ఎందుకు..

[illegible]

### నమ్మించి గొంతు కోశారు: కాపు



[illegible]

---

### జగన్‌కు సుప్రీంలో షాక్

#### ఆర్ 5 జోన్‌పై విచారణ ఏప్రిల్‌కు వాయిదా

న్యూఢిల్లీ: [illegible]

## దోచుకున్న ఆస్తులకు చట్టబద్ధత కోసమే ఈ చట్టం తీసుకొచ్చారా?

#### సమగ్ర భూహక్కు చట్టంపై పవన్ విమర్శ - న్యాయవాదుల పోరాటానికి అండగా ఉంటామని హామీ

మంగళగిరి: [illegible]

### భారతి సిమెంట్స్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో భారతి సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. [illegible]

# ఆంధ్రప్రదేశ్‌లో అసలు ప్రభుత్వం అనేది ఉన్నదా?

[illegible]

### అంగన్‌వాడీ వర్కర్లు గొంతెమ్మ కోరికలేవీ కోరడం లేదు

[illegible]

### పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం వారి ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాల్లో పరిశుభ్రత కోసం మున్సిపల్ కార్మికులు

[illegible]

### కుటుంబాలను చీల్చేది, కుట్రలు చేసేది ఎవరు?

[illegible]



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ సేవలు 17వ తేదీ వరకూ అందుబాటులో ఉంటాయి. ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాల కొరకు కార్యాలయంలో సంప్రదించాలి.

## 23న టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ముఖ్య అతిథిగా పాల్గొననున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
- గోడపత్రికలను ఆవిష్కరించిన లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లు
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వినతి



[illegible]

## తెలుగు రాష్ట్రాల్లో గ్రీన్ రెవల్యూషన్‌కు ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడు



- బుచ్చి రామ్ ప్రసాద్, బండారు వంశీకృష్ణ -



[illegible]

# "రా కదిలిరా" సభతో జిల్లాలో ఎన్నికల తీర్పును ముందే చెప్పాలి

## - ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తిరువురులో జరిగే "రా కదిలిరా" బహిరంగ సభకు పార్టీ శ్రేణుల పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, సభ విజయవంతం చేసి ఎన్టీఆర్ జిల్లాలో రానున్న ఎన్నికల్లో తీర్పు ఏ విధంగా ఉంటుందనేది ముందే చెప్పాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు.
శుక్రవారం ఉదయం ఆటోనగర్‌లోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నేతృత్వం లో తూర్పు నియోజకవర్గ తెదేపా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పరిశీలకు లుగా కోవెలమూడి రవీంద్ర, గోనుగుంట్ల కోటేశ్వర రావు, కొలనకళ్ల బుల్లయ్య, సుదిమల్ల రవీంద్ర, వెలగపూడి శంకర్ బాబులు హాజరయ్యారు. తిరువూరు లో జరిగే కదిలిరా సభను ఏ విధంగా విజయంతం చేయాలనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా **ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ..** శ్రీరామ చంద్రుడు ఏ విధంగా అయితే మంచి చేయదా నికి, ప్రజల కోసం ఎన్ని ఇబ్బందులు పడ్డారో అదే విధంగా చంద్రబాబు నాయుడు కూడా ప్రజల సంక్షేమం కోసం ఎన్నో ఇబ్బందుల పడ్డారన్నారు. తిరువూరు సభకు తెలుగుదేశం శ్రేణులు పెద్దఎత్తున హాజరై జగన్ రాక్ష పాలనకు ఈ సభ ద్వారానే చరమగీతం పాడాలన్నారు. జగన్ జైలుకు వెళ్ళిన సమయంలో వైకాపా వారు, జగన్ బంధువులు కూడా ఎవరు తినలేదు, అందరిలాగా మా వాడు తిన్నాడు అందుకని జైలుకు పంపుతారా అన్నారని, కాని చంద్రబాబు జైలుకు వెళితే అందులో అవినీతి దొరక్కపోగా ఆయన చేసిన అభివృద్ధి భయటకు వచ్చిందన్నారు. ఆయన 74 వేళ్ళ వయస్సులో జైల్లో పడిన బాధను రేపటి సభ విజయంతం ద్వారా తొలగించాలన్నారు. ప్రతి డివిజన్లో లో కూడా పెద్ద ఎత్తున సభకు హాజరవ్వాలని దానికి కావాల్సిన ఏర్పాట్లు తాను సమకూర్చుతానని గద్దె రామమోహన్ తెలిపారు.

**కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ..** సామాజిక న్యాయం అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెదేపా ద్వారానే వచ్చిందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికల ముందు జరిగే అతిపెద్ద బహిరంగ సభ ఇదే అవుతుందని తదుపరి రోడ్లు తప్ప జిల్లా స్థాయి బహిరంగ సభలు ఉండవని, కాబట్టి ఈ సభ విజయంతం ద్వారా జిల్లాలో తెలుగుదేశం, జనసేన బలమేంటో నిరూపించాలన్నారు. ప్రతి డివిజన్లో కూడా సమావేశాలు ఏర్పాటు చేసుకుని 7వ తారీఖు సభకు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.
**వికలాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ..** తెలుగుదేశం పార్టీ అంటేనే ఒక నమ్మకమని అందువల్లే గద్దె రామమోహన్ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీ జెండాను విజయవాడ తూర్పులో ఎగురవేస్తూనే ఉన్నారన్నారు. తెలుగుదేశం జెండా పేద ప్రజలకు అండ అని, తిరువూరు సభతో రాష్ట్రంలో ఎన్నికల తీర్పు ఏ విధంగా ఉంటుందనే రుజువుచేయాలన్నారు. సూదిమల్ల రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల పార్టీ అని తన లాంటి చిన్న స్థాయి వారు కూడా ఏ.ఎం.సి ఛైర్మన్లుగా పనిచేశారంటే అది తెదేపాతోనే సాధ్యమైందన్నారు.

తిరువూరు సభకు నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆ సభను విజయవంతం చేయాలని కోరారు.
**కొనకళ్ల బుల్లయ్య మాట్లాడుతూ..** తెలుగుదేశం పార్టీలోనే బి.సి, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరిగిందని, మొదట్లో కొనకళ్ళ నారాయణకు ఎం.పి సీటు ఇప్పించడంలో గద్దె రామమోహన్ కీలకంగా వ్యవహరించారన్నారు. సమాజంలో కులాల మధ్య అంతరాలు తొలగింది తెదేపాతోనే జరిగిందన్నారు. తిరువూరు సభకు పెద్దఎత్తున తెదేపా, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.
**వెలగపూడి శంకరబాబు మాట్లాడుతూ..** రాష్ట్ర ప్రజలను సైకో జగన్ ఏవిధంగా ఇబ్బంది పెట్టింది. అలాగే తెదేపా శ్రేణులపై కేసులు పెట్టడం, చంద్రబాబును జైలుకు పంపడం ద్వారా మనలో ఏర్పడిని కసిని రేపటి తిరువూరు సభ విజయంతం ద్వారా తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఫిరోజ్, చెన్నుపాటి గాంధీ కాంత్రిశ్రీ, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, సిద్దెం నాగేంద్ర రెడ్డి, నందిపాటి దేవానంద్, దాసరి గాబ్రియేలు, వేముల దుర్గారావు, పేరేపి ఈశ్వర్, గుండు శ్రీనివాస్, పలిశెట్టి అన్నారావు, మోటేపల్లి చిన్నా, మాదల చిన్నతల్లి, గోగుల రమేష్, దయాల శిరీషా గాంధీ, దోమకొండ రవి, పడాల గంగాధర్, చిప్పాడ నాగేశ్వరరావు, తాడి బాబూరావు, నర్రా కిషోర్, యలమంచిలి దేవేంద్ర, జాస్తి లక్ష్మీపతి, శాయన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఓట్ల దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- టీడీపీ - జనసేన శ్రేణులు సమష్టిగా పనిచేయాలి
- చిలకలూరిపేట పట్టణ నాయకులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం



**చిలకలూరిపేట (చైతన్యరథం):** తెలుగుదేశం- జనసేన కార్యకర్తలంతా వైసీపీ ఓట్ల దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రాష్ట్రంలో వైసీపీకి ఓటమి ఖాయమైన పరిస్థితుల్లో విపక్షాల ఓట్ల జాబితాల్లో గోల్‌మాల్‌కు జగన్‌రెడ్డి ముఠా ఎంతకైనా తెగించే అవకాశం ఉందన్నారు. సొంతపార్టీ నేతలే జగన్ బై బై అని పారిపోతున్న పరిస్థితుల్లో బ్లూ బ్యాచ్ విపక్షాల ఓట్లు తొలగించడం, దొంగఓట్లు చేర్పించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 22న ఫొటోలతో కూడిన తుది ఓటరు జాబితాలో విడుదల చేసేందుకు ఈసీ సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఓటును చాలా జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు ప్రత్తిపాటి. ఉన్న ఓట్ల తొలగింపు, కొత్త ఓట్ల చేర్పులపై ఎలాంటి అనుమానం ఉన్నా తక్షణం ఫిర్యాదులు చేయాలని, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు. ఈ విషయాలతో పాటు పట్టణంలో తెదేపాను బలోపేతం చేయడానికి చిలకలూరిపేట 10, 11 వార్డుల టీడీపీ నాయకులతో శుక్రవారం ప్రత్తిపాటి సమీక్ష జరిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితా విషయంలో జాగురకతతో ఉండడంతో పాటు... వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అదే సమయంలో తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివ రించాలని కోరారు. తొలివిడత మేనిఫెస్టోలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన 6 పథకాల్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచిం చారు. మినీ మేనిఫెస్టో పథకాలపై ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్ విధిగా జరగాలన్నారు. ఓటర్ల పరిశీలనపై ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, జాబితాపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఓటు కీలకమని, పొరపాటు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనేకమంది వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి రావడం శుభపరిణామం అని ప్రత్తిపాటి తెలిపారు. వైకాపాను శా శ్వతంగా ఇంటికి పంపించే విధంగా వచ్చే ఎన్నికల్లో తెదేపా, జన సేన శ్రేణులు సమష్టిగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలన్నారు.

# జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు

- ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీకి గుడ్ బై
- మాజీమంత్రి నెట్టెం రఘురామ్ వ్యాఖ్య



**విజయవాడ (చైతన్యరథం):** జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని, ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆ పార్టీకి గుడ్ బై చెబు తున్నారని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్ బై చెబుతున్నారని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని రాజీనామాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడం లేదని, జగన్‌రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమే అని భావించి పార్టీ మారుతున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడిందని, దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైసీపీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలకు మారుతున్నారని రఘురామ్ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ జగన్ రెడ్డిలో అధికారం కోల్పోతామనే భయం పట్టుకుందన్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి మార్చుతున్నారని, ప్రజా సేవ చేయడంలో వైసీపీ పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంత సీటులో పోటీ చేసేందుకు సిద్దంగా లేరని, వీరంతా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే భయంతో వారంతా ఉన్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ప్రజలకు సేవ చేయడంలో విఫలం కావడం, వైసీపీ వారిని నిర్దాక్షిణ్యంగా దోపిడీ చేయడం వల్ల ఇలాంటి పరిస్థితి అనివార్యమైందన్నారు. ఇప్పటికే మరో 50 మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారు. వారి మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఇందుకు కారణమని అన్నారు. ఏపీలో అన్ని వర్గాల నమ్మకాన్ని కోల్పోయిన జగన్ రెడ్డిని మనం 2024 ఎన్నికల్లో ఇంటికి పంపించే అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ పులివెందులలో కూడా గెలిచే పరిస్థితి లేదని నెట్టెం రఘురామ్ స్పష్టం చేశారు.

# ప్రజల బతుకుల్లో వెలుగు రావాలంటే సంకీర్ణ ప్రభుత్వం రావాలి

- రాయవరంలో 2వ రోజు "బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ"



**మండపేట (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ప్రజల బతుకుల్లో వెలుగు రావాలంటే సంకీర్ణ ప్రభుత్వం రావాలని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. రాయవరం మండలం, రాయవరం గ్రామంలో 2వ రోజు "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో శు క్రవారం జనసేన, టీడీపీ శ్రేణులతో కలసి క్లస్టర్ 7లో యూనిట్ 22 లో ఇంటింటికీ పర్యటించి వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలకు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారాన్ని అడ్డుగా పెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయటం తప్ప చేసిందేమి లేదని అన్నారు. సీఎంగా భాద్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు కాబోతున్న ప్రజల మేలు కోసం, వారి జీవన విధానం కోసం ఆయన చేసిందేమి లేదన్నారు. ఎవ్వరికీ ఈ ప్రభుత్వం మేలు చేసిన దాఖలు లేవన్నారు. ప్రగతి లేదు, అభివృద్ధి లేదు పారిశ్రామికరంగంగా ఎటువంటి అభివృద్ధి లేదని ఆయన విమర్శించారు. ఓటుతో ప్రజలు జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంకీర్ణ ప్రభుత్వం రావటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో అయితాబత్తుల



**అమలాపురం(చైతన్యరథం):** నియోజకవర్గం అమలాపురం పట ్టణం గువ్వలవారి వీధిలో 22వా ార్డులో నియోజకవర్గటీడీపీ ఇంచా ర్జ్, మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రచ్చబండ సమావేశంలో బాబు షూరిటీ భవిష్య త్‌కు గ్యారంటీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆనంద రావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి, ఇంటిం టికి వెళ్లి కారపత్రాలను పంపిణి చేసి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అనంతరం ఇంటి ఇంటికి తిరిగి బాబు స్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కరపత్రాలను పంపిణి చేసారు.

## నో యువర్ ఆర్మీ ఫెస్టివల్‌లో సీఎం యోగీ

- అజాల్ట్ రైఫిల్‌తో ఫోజిచ్చిన యూపీ సీఎం



లక్నో: ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇవాళ లక్నోలో నో యువర్ ఆర్మీ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన అక్కడ ఏర్పాటు చేసిన ఆయుధ ప్రదర్శనను పరిశీలించారు. ఆర్మీ వాడే ఆధునిక ఆయుధాలను ఆ ఈవెంట్‌లో ప్రదర్శించారు. ట్యాంకులు, ఆర్టిల్లరీ గన్స్‌తో పాటు వివిధ రకాల తుపాకులను ప్రదర్శనలో ఉంచారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆ ఈవెంట్‌కు చెందిన ఫోటోలను పోస్టు చేశారు. భారతీయ సైన్యం గురించి యువత తెలుసుకునేందుకు ఇదో మంచి అవకాశం అని పేర్కొన్నారు. ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల ఆయుధాలను ఆయన తిలకించారు. ఆ ఈవెంట్‌లో రైఫిల్‌ను పట్టుకున్నారు. షూటర్ తరహాలో ఆ అజాల్ట్ రైఫిల్‌తో ఆయన ఫోజు ఇచ్చారు. రైఫిల్‌తో షూటర్ తరహాలో టార్గెట్‌ను చూశారు.

# జపాన్ భూకంప మృతులకు ప్రధాని మోదీ సంతాపం

## ఫుమియో కిషిడాకు లేఖ

న్యూఢిల్లీ: జపాన్ ఇటీవల సంభవించిన భూకంప విషాదాన్ని మిగిల్చింది. ఈ భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన 64 మంది కుటుంబాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు జపాన్ ప్రధాని ఫుమియో కిషిడాకు ప్రధాని మోదీ లేఖ రాశారు. భూకంపం గురించి తెలియగానే తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆ లేఖలో తెలియజేశారు. 'భూకంపంలో అయిన వాళ్లను కోల్పోయి దుఃఖంతో ఉన్న కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ప్రకృతి విపత్తుతో తీవ్రంగా ప్రభావితమైన జపాన్ దేశానికి, ప్రజలకు నా సంఘీభావం ప్రకటిస్తున్నా. వ్యూహాత్మక, ప్రాపంచిక భాగస్వామిగా జపాన్‌తో బంధానికి భారత్ విలువనిస్తున్నది. ప్రస్తుతం తరుణంలో జపాన్‌కు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉన్నది' అని కిషిడాకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు.

కాగా, 2024 జనవరి 1న (గత సోమవారం) సెంట్రల్ జపాన్‌లో 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఆ తర్వాత కొన్ని గంటల వ్యవధిలోనే 21 సార్లు భూమి కంపించింది. ఈ ఘటనలో ఇప్పటికే 64 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 250 మంది గల్లంతయ్యారు. ఇంకా



శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కోర్టులో సీజేఐ చంద్రచూడ్ ముందు రెండు విస్కీ బాటిల్స్..

- బాటిల్స్‌ను చూడగానే గట్టిగా నవ్విన న్యాయమూర్తి
- రెండు మద్యం కంపెనీల మధ్య ట్రేడ్ మార్క్ ఉల్లంఘన వివాదానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా..

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ముందు రెండు విస్కీ బాటిల్స్ ఉంచారు. ఇది చూసిన ఆయన గట్టిగా నవ్వారు. ఈ బాటిల్స్ మీరు తెచ్చారా? అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగీని ప్రశ్నించారు. రెండు మద్యం కంపెనీల మధ్య ట్రేడ్ మార్క్ ఉల్లంఘన వివాదానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన జేకే ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ 'లండన్ ప్రైడ్' పేరుతో మద్యం తయారు చేస్తోంది. అయితే తమ కంపెనీ 'బ్లెండర్స్ ప్రైడ్' ట్రేడ్‌మార్క్ 'ఇంపీరియల్ బ్లూ' బాటిల్ రూపాన్ని జేకే ఎంటర్‌ప్రైజెస్ ఉల్లంఘించిందని మరో మద్యం తయారీ కంపెనీ పెర్నోడ్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో జేకే ఎంటర్‌ప్రైజెస్‌పై తాత్కాలికంగా నిషేధం విధించాలని మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై పెర్నోడ్ కంపెనీ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం దీనిపై శుక్రవారం విచారణ జరిపింది. రెండు ఉత్పత్తులను కోర్టులోకి తీసుకురావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగీ, ధర్మాసనాన్ని అభ్యర్థించారు. అనంతరం రెండు మద్యం బాటిళ్లను తన టేబుల్‌పై ఉంచి వాదనలు వినిపించారు.

మరోవైపు సుప్రీంకోర్టులో రెండు విస్కీ బాటిల్స్ చూసిన సీజేఐ చంద్రచూడ్ బిగ్గరగా నవ్వారు. 'ఈ సీసాలు మీతోపాటు తీసుకువచ్చారా?' అని సీనియర్ న్యాయవాది ముకుల్‌ను



అడిగారు. అవునని బదులిచ్చిన ఆయన రెండు ఉత్పత్తుల మధ్య సారూప్యతను చూపించడానికి వాటిని తెచ్చినట్లు చెప్పారు. ఈ కేసులో ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన ఎలా జరిగిందో అన్నది ఆయన వివరించారు. దీంతో గతంలో ఇలాంటి తరహా కేసు విచారణ గురించి సీజేఐ చంద్రచూడ్ ప్రస్తావించారు. కాగా, వాదనల తర్వాత మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్టే విధించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అనంతరం ఈ బాటిల్స్ తీసుకెళ్లతారా? అని సీజేఐ చంద్రచూడ్‌ను సీనియర్ న్యాయవాది ముకుల్ సరదాగా అడిగారు. దీనికి ఆయన నవ్వుతూ 'ఎస్ ప్లీజ్' అని అన్నారు.

# హైజాక్ చేసిన కార్గో షిప్‌పైకి.. ఇండియన్ నేవీ మెరైన్ కమాండోలు



న్యూఢిల్లీ: సముద్రపు దొంగలు హైజాక్ చేసిన కార్గో షిప్ పైకి ఇండియన్ నేవీ మెరైన్ కమాండోలు చేరుకున్నారు. వెంటనే ఆ ఓడను వీడి వెళ్లాలని సముద్రపు దొంగలను హెచ్చరించారు. భారతీయ సిబ్బందిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. లైబీరియాకు చెందిన కార్గో షిప్ 'ఎంవీ లీలా నార్ఫోక్'ను సోమాలియా తీరం సమీపంలో సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. అందులో 15 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు.

కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ చెన్నై స్పందించింది. హైజాక్ అయిన కార్గో షిప్‌ను అనుసరించి సోమాలియా తీరానికి చేరింది. ఆ వెంటనే మెరైన్ కమాండోలు రంగంలోకి దిగారు. హైజాక్ చేసిన ఆ ఓడను విడిచి వెళ్లాలని హెలికాప్టర్ ద్వారా సముద్ర దొంగలను హెచ్చరించారు.

అనంతరం కార్గో షిప్ 'ఎంవీ లీలా నార్ఫోక్' పైకి మెరైన్ కమాండోలు దిగారు. 15 మంది భారతీయ సిబ్బందితోపాటు మిగతా వారిని సముద్ర దొంగల బారి నుంచి కాపాడేందుకు మెరైన్ కమాండోలు స్పెషల్ ఆపరేషన్ చేపట్టనున్నట్లు ఇండియన్ నేవీ తెలిపింది. కార్గో షిప్‌లోని సిబ్బంది సేఫ్ జోన్‌లో ఉన్నట్లు పేర్కొంది.

# బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ పోలీసుల సంచలన రిపోర్ట్

- నమోదైన లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా..

న్యూఢిల్లీ : రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ రెజ్లర్లను బెదిరించారని, వారిని మౌనంగా ఉండమని ఆదేశాలు జారీ చేశారని ఢిల్లీ పోలీసులు రూజ్ అవెన్యూ కోర్టుకు తెలిపారు. మహిళా రెజ్లర్ల ఆరోపణల దృష్ట్యా ఆ బీజేపీ ఎంపీపై నమోదైన లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా.. ఆయనపై అభియోగాలు మోపాలా? వద్దా? అనే దానిపై కొత్త వాదనని ప్రారంభించిన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు గురువారం ఈ సంచలన రిపోర్ట్ ఇచ్చారు. రెజ్లర్ల వాంగ్మూలాలను ఢిల్లీ పోలీసు న్యాయవాది అతుల్ శ్రీవాస్తవ చదువుతూ.. "మీరు రెజ్లింగ్‌లో కొనసాగాలంటే నిశ్శబ్దంగా ఉండాలి. నేను తలచుకుంటే ఒకరి కెరీర్‌ని మెరుగుపరచగలను లేదా నాశనం చేయగలను" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. బ్రిజ్ భూషణ్ చేసిన వ్యాఖ్యలు ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 506 ప్రకారం నేరపూరితమైనవని అతుల్ శ్రీవాస్తవ వాదించారు. ఇదే సమయంలో మరో ఫిర్యాదుదారుడి వాంగ్మూలాన్ని ఉటంకిస్తూ.. నేను ధోతీ-కుర్తా వేషధారణలో ఎలా ఉన్నానని బ్రిజ్‌భూషణ్ అడిగారని, ఇది ఒక అమ్మాయిని అడగాల్సిన ప్రశ్నేనా అని అన్నారు. ఓ రెజ్లర్ ఫిర్యాదును ఉటంకిస్తూ.. డబ్ల్యూఎఫ్ఐ మాజీ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్ కార్యాలయంలోకి కేవలం మహిళలకు మాత్రమే అనుమతి ఉందని ఢిల్లీ పోలీసులు తెలిపారు. మహిళా రెజ్లర్లు లోపల ఉన్నప్పుడు తోమర్ కార్యాలయం తలుపులు మూసి ఉంచారని, లోపలికి మగ రెజ్లర్‌ను రానివ్వకుండా ఆపేశారని ఓ ఫిర్యాదుదారుడు చెప్పారని..




ఇది వాళ్ల దుర్బుద్ధిని సూచిస్తుందని శ్రీవాస్తవ కోర్టుకు చెప్పారు. బ్రిజ్‌భూషణ్ ఒక మహిళా రెజ్లర్‌ను కౌగిలించుకొని, ఒక తండ్రిలా అలా చేశానని ఆయన చెప్పారని.. ఆయన ఉద్దేశం మంచిదే అయినప్పుడు వివరణ ఎందుకు ఇచ్చారని శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఇదిలావుండగా.. గురువారం బ్రిజ్‌భూషణ్ కోర్టు విచారణకు హాజరు కాలేదు. సామాజిక బాధ్యత కారణంగా విచారణకు మినహాయింపు ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది కోరగా.. అందుకు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. తాజా వాదనల్ని ఢిల్లీ పోలీసులు అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ప్రియాంక రాజ్‌పూత్ ముందు వినిపించారు. కాగా.. తమను లైంగికంగా వేధించాడని బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు చేయడంతో పాటు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెజ్లర్లు కొన్ని వారాలపాటు నిరసన చేపట్టారు. దీంతో.. ఢిల్లీ పోలీసులు గతేడాది జూన్ 15న బ్రిజ్‌భూషణ్‌పై ఐపీసీ సెక్షన్‌లు 354, 354ఏ, 354డి, 506 కింద ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.

# శరద్ పవార్ మనవడు రోహిత్ పవార్ కంపెనీలో ఈడీ దాడులు

- బారామతి, పింప్రి, పుణె, ఔరంగబాద్‌లో సోదాలు
- రూ.50 కోట్లకు కొనుగోలు చేయడంపై అనుమానాలు



ముంబై: ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మనవడు రోహిత్ పవార్‌కు చెందిన బారామతి ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం నాడు సోదాలు నిర్వహించారు. దాడులను శరద్ పవార్‌కు చెందిన ఎన్సీపీ తీవ్రంగా ఖండించింది. ఇటీవల రోహిత్ పవార్ యువ సంఘర్ష్ యాత్ర చేపట్టారని, దానికి జనం నుంచి వచ్చిన స్పందన ఓర్వలేక కేంద్రంలోని బీజేపీ ఇలా చేస్తుందని విమర్శించింది. ఈ దాడులతో రోహిత్ పవార్ మరింత శక్తిమంతం అవుతారని శరద్ పవార్ వర్గానికి చెందిన నేత క్లైడ్ క్రాస్టో తెలిపారు. కన్నడ్ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని రోహిత్ పవార్‌కు చెందిన బారామతి ఆగ్రో తక్కువ ధరకు కొనుగోలు చేసింది. రూ.50 కోట్లకు కొనుగోలు చేయడంతో బీజేపీ అనుమానాలు వ్యక్తం చేసింది. కొనుగోలుపై దర్యాప్తు చేయాలని ఈడీని బీజేపీ నేత సోమయ్య మరోసారి కోరారు. దీంతో దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగి ఈ రోజు బారామతి, పింప్రి, పుణె, ఔరంగబాద్‌లో సోదాలు నిర్వహించింది.


Srikakulam
Vizia-
nagaram
Visakhapatnam
East
Godavari
West
Godavari
Kurnool
Anantapur
Kadapa
iTDP
చంద్రన్న సమర శంఖారావం
కనిగిరి వేదికగా యుద్ధభేరి....
ఇది యుద్ధం - విజయం తథ్యం